# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

సోమవారం | 23 మార్చి, 2026 | పేజీలు : 06


## రామప్ప దేవాలయంను సందర్శించిన నెదర్లాండ్ దేశస్తులు



**ప్రజాపక్షం/వెంకటాపూర్:** మండలంలోని పాలంపేట గ్రామంలో గల రామప్ప దేవాలయాన్ని ఆదివారం నెదర్లాండ్ దేశానికీ చెందిన సైమన్, జూలీయన్ లు సందర్శించారు. ఈ సందర్భంగా వారు ఆలయంలో పూజలు నిర్వహించగా ఆలయ అర్చకులు హరీష్ శర్మ ఉమాశంకర్లు తీర్థప్రసాదాలు అందజేశారు. రామప్ప చరిత్ర శిల్పకళ ప్రాముఖ్యతను టూరిజం గైడ్ గోరంట్ల విజయకుమార్ వారికి వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయ శిల్పకళ చాలా బ్యూటిఫుల్ గా ఉందని కొనియాడారు. అనంతరం రామప్ప చెరువును సందర్శించి బోటింగ్ చేశారు. వారి వెంట టూరిస్ట్ పోలీసులు శ్రీనివాస్, బద్రు, పురావస్తు, దేవాదాయ, టూరిజం శాఖల సిబ్బంది ఉన్నారు.

# జనగణన ప్రక్రియలో ఖచ్చితత్వం కీలకం

### మూడు రోజుల టెక్నికల్ అసిస్టెంట్ల శిక్షణలో కలెక్టర్ సందీప్‌కమార్ ఝూ

**ప్రజాపక్షం/జనగామ:** జనగణనలో ఖచ్చితత్వం కీలకమని జనగామ జిల్లా కలెక్టర్ సందీప్‌కమార్ ఝూ అన్నారు. జనగణన 2027 ఫేస్1 జాబితా, గృహ గణన నిర్వాహణలో భాగంగా నూతనంగా ఎంపికైన టెక్నికల్ అసిస్టెంట్ల మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టరేట్‌లో కలెక్టర్ సందీప్‌కుమార్ ఝూ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జనగణన 2027 ఫేస్1 గృహాల జాబితా, గృహ గణన ఎంతో ముఖ్యమైందన్నారు. జనగణన దేశ అభివృద్ధిక ముఖ్యమైన ప్రాథమిక సమాచార సేకరణ ప్రక్రియ అని, ప్రతి వివరాన్ని ఖచ్చితంగా నమోదు చేయడం, సాంకేతిక పరికరాల వినియోగంపై పూర్తి అవగాహన అవసరమన్నారు. డేటా సేకరణలో పారదర్శకతపై ఇతర వివరాలపై శిక్షణలో నిశితంగా వినడంతో పాటు అర్థం చేసుకోవాలన్నారు. మూడు రోజుల పాటు జరిగే అంశాల్ని ఖచ్చితంగా అమలు చేయడం, జనగణనలో ఖచ్చితత్వం పాటించడం జరగాలన్నారు. ఉన్న వాస్తవాల ఆదారంగానే సర్వేలు జరగాలని ఆదేశించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో సిపిఓ చన కోట్యానాయక్, శిక్షకులు రవినాయక్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



## ట్రెంచ్ కొట్టడం వల్ల ఇసుక రవాణ ఆగేనా!



### వాగులోని ఇసుక ట్రాక్టర్లు వెళ్లకుండా ట్రెంచ్ కొట్టించిన అధికారులు..

### కింది స్థాయి సిబ్బందిని మచ్చిక చేసుకుని వ్యాపారం

**ప్రజాపక్షం/నర్సింహులపేట:** మండలంలోని అకేరు వాగులో రాత్రి,పగలు తేడా లేకుండా నిత్యం ఇసుక అక్రమ రవాణా జరుగుతూనే ఉంటుంది.పలు మార్లు స్థానిక ఎమ్మెల్యే రాంచంద్రునాయక్ ఇసుక రవాణాకు చెక్ పెట్టాలని అధికారులను ఆదేశించారు.అయిన ఇసుక వ్యాపారులు ఆగకుండా కార్యాలయంలోని కింది స్థాయి సిబ్బందిని మచ్చిక చేసుకుని ఎమ్మెల్యే ఆదేశాలను సైతం తుంగలో తోక్కి ఇసుక అక్రమ వ్యాపారం చేయడం ప్రారంభించారు.గతంలో జిల్లా స్థాయి అధికారులు హెచ్చరించిన అక్రమార్కుల్లో మాత్రం చలనం లేకపోయింది.ఎలాంటి అనుమతి పత్రాలు,కనీసం డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా,మైనర్లను డ్రైవర్లుగా పెట్టుకుని దర్జాగా ఇసుక వ్యాపారం నడిపిస్తున్నారు. దీంతో ఆదివారం తాహశీల్దారు రమేష్‌బాబు ఆదేశాల మేరకు మండలంలోని బక్కతండా, జయపురం,కౌసల్యదేవిపల్లి,రామన్నగూడెం,ఫకీరా తండా ఇసుక ర్యాంపుల వద్ద జేసీబీతో ట్రెంచ్ కొట్టించారు.గతంలో అనేక పర్యాయాలు ట్రెంచ్ కొట్టిన ఇసుక వ్యాపారులు మాత్రం రాత్రి వేళల్లో ట్రెంచ్‌లను ధ్వంసం చేసి మరి దర్జాగా ఇసుక రవాణా చేపట్టారు.మండలంలో ఇసుక వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిలుతుందని ఇలాంటి ట్రెంచ్‌లు ఎన్ని కొట్టించిన ఇసుక రవాణా ఆగదని అకేరు వాగు పరివాహక ప్రజలు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు.

## ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన చట్టాలు అమలు చెయ్యాలి: గొప్ప వీరయ్య

**ప్రజాపక్షం/మంగపేట:** ములుగు జిల్లా మంగపేట మండలంలో మన్యసీమ భవనంలో ఆదివారం రోజున మంగపేట మండల అధ్యక్షులు తాటి నాగరాజు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి మన్య సీమ పరిరక్షణ సమితి డోలు దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు గొప్ప వీరయ్య హాజరై మాట్లాడుతూ, తహసీల్ పరిధిలోని 23 రెవెన్యూ గ్రామాల ఆదివాసీల భూ సమస్యలు పై స్థానిక ఆదివాసుల పై ఫారెస్ట్ అధికారులు దాడులపై ఆదివాసి గిరిజన రైతులు సాగు చేస్తున్న భూముల ను ఫారెస్ట్ లో కలుపుకోవడానికి కందకాలు తీస్తున్నారు. షెడ్యూల్ ఏరియాలో ఎలాంటి రైట్స్ చట్టాలు లేని వలస గిరిజనేతరులకు ఆంధ్ర గిరిజనేతరులు రెవెన్యూ అధికారులకు లంచాలు ఇచ్చి తీసుకొని పట్టా పాస్ బుక్ ఇస్తున్నారు. ఎస్.కె మహమ్మద్ హుస్సేన్, యార్లగడ్డ వెంకట సుబ్బమ్మ, ఎన్టీఆర్ విగ్రహం ముక్తి రవి, ముక్తి పొట్టి, ముక్తి రాములు, గిరిజన పట్టా భూమిని ఆక్రమించిన విషయం జిల్లా కలెక్టర్ ఆర్‌డిఓ ములుగు తాహసిల్దార్ అనేక సార్లు దరఖాస్తు ఇవ్వడం జరిగింది. గిరిజనులకు ఫలితం లేదు అన్యాయం చేస్తున్నారు. అందుకని ఈ నెల 24న మంగళవారం రోజున మంగపేట తహసీల్దార్ కార్యాలయం ముందు ఆదివాసీ సంఘాల రిలే నిరాహార దీక్షలు చేయడానికి నిర్ణయించడం జరిగింది. ఈ గిరిజనుల పట్టా భూముల అక్రమంగా భవన నిర్మాణం విగ్రహాలను తొలగించాలని డిమాండ్ చేస్తూన్నాం. ఈ కార్యక్రమంలో మన్య సీమ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈసం యాదయ్య, గొప్ప చంద్రకాంత్, తోలేం సుధాకర్, తుడుం దెబ్బ మండల ప్రధాన కార్యదర్శి కోరెం మొగిలి మన్య సీమ ఉపాధ్యక్షులు పునెం రాములు, ప్రధాన కార్యదర్శి కోమరం రవి, జబ్బ నరేష్, ముక్తి రవి, ఇరుప అరుణ తోలేం సౌమ్య, మండల నాయరకులు నాలి సౌందర్య, వాగబోయిన లావణ్య, పుసం సావిత్రి కురుసం జ్యోతి పాల్గొన్నారు.



## 24న అంగడి వేలం పాట

**ప్రజాపక్షం/కొడకండ్ల:** మండల గ్రామ పంచాయితి పరిధిలోని అంగడిలో 2026-27 ఆర్థిక సంవత్సరానికి (ఏప్రిల్ 1, 2026 నుండి మార్చి 31, 2027 వరకు) పశువుల, గొర్రెలు, మేకల, కూరగాయలు, బట్టలు, పండ్లు, ఇతర క్రయవిక్రయాల సుంకం వసూలు చేసుకునే హక్కు కోసం బహిరంగ వేలం నిర్వహించడం జరుగుతుందని కొడకండ్ల సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 24న కొడకండ్ల గ్రామ పంచాయితీలో ఉదయం 11 గంటలకు నిర్వహించడం జరుగుతుందన్నారు. వేలంలో పాల్గొనేవారు ధరావత్ రూ.20వేలు డీడీ లేదా నగదు రూపంలో చెల్లించి రసీదు పొందాలన్నారు.

## సిఎం సహాయనిధి చెక్కుల పంపిణీ



**ప్రజాపక్షం/పాలకుర్తి:** మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి ఆదివారం లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజకవర్గం లోని ఆరు మండలాలలకు 323 మంది లబ్దిదారులకు రూ.1,18,52,000 విలువైన చెక్కులను అందజేసినట్లు ఆమె తెలిపారు. ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, లబ్దిదారులు పాల్గొన్నారు.

## నేడు అసెంబ్లీ ముట్టడి



**ప్రజాపక్షం/గోవిందరావుపేట:** ఈ నెల 23న రాష్ట్ర బీజేపీ పార్టీ అధ్యక్షులు రామచంద్రరావు నిర్వహించనున్న అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి భారీ విజయవంతం చేయాలని బీజేపీ నాయకులు పిలుపునిచ్చారు ఈ మేరకు గోవిందరావుపేట మండల అధ్యక్షులు మార్క సతీష్ మాట్లాడుతూ మండలం నుంచి కార్యకర్తలు ప్రజలు పెద్ద సంఖ్యలు పాల్గొనాలని కోరారు ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ ముట్టడి కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు హామీల అమలులో జరుగుతున్న ఆలస్యం ప్రజల్లో అసంతృప్తిని పెంచుతోందని పేర్కొన్నారు రైతులు మహిళలు యువత ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు రైతు భరోసా మహిళలకు తులం బంగారం యువతకు స్కూటీలు ఉద్యోగ అవకాశాలు వంటి కీలక మామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు ప్రజల హక్కుల కోసం జరుగుతున్న ఈ ఉద్యమంలో ప్రతి కార్యకర్త బాధ్యతగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# స్కాములు తప్ప స్కీములు లేని బడ్జెట్



**ప్రజాపక్షం/నర్సంపేట :** రాష్ట్ర ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క శుక్రవారం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ లో స్కాములు తప్ప స్కీములు లేవని రైతుబంధు వరంగల్ జిల్లా మాజీ కోఆర్డినేటర్ ఎల్లావుల లలిత యాదవ్ అన్నారు. శుక్రవారం గ్రేటర్ వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ సమీపంలోని బాలాజీ నగర్ లో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కేతిరి రాజశేఖర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి హాజరైన లలిత యాదవ్ మాట్లాడుతూ బడ్జెట్ లో మహాలక్ష్మి పథకానికి రూ.2500మాటే లేదని, కౌలు రైతులపై కనికరం చూపలేదని, ఎస్సి, ఎస్టి, సబ్ సబ్ ప్లాన్ నిధులు గత బడ్జెట్ కంటే ఈసారి కోత విధించారన్నారు. ఆరు గ్యారంటీలు అంటూ కాంగ్రెస్ ప్రభుత్వం కాలం గడుపుతుందని, గాని ఆరు పైసలు కూడా ఖర్చు చేయలేదు. ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్ పూర్తిగా డొల్లగా ఉంది, అందులో పెద్ద మోసం ఉంది. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సుమారు రూ.3.85 లక్షల కోట్లు ఖర్చు చేసి పెద్ద ప్రాజెక్టులు పూర్తి చేశామని, కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి కోసం ఖర్చు చేసిన నిధులను చూపాలి. బిఆర్ఎస్ హయాంలో వరంగల్ హెల్త్ సిటీ కోసం రూ.1500 కోట్లతో 24 అంతస్తుల భవనం నిర్మించామని, దేవాదుల ప్రాజెక్టుకు రూ. 15వేల కోట్లు ఖర్చు చేసి పూర్తి చేశామని, కాంగ్రెస్ బడ్జెట్ జీరో బడ్జెట్ అని, అసెంబ్లీలో ప్రాంత సమస్యలు చెప్పేందుకు స్థానిక ఎమ్మెల్యే అవకాశం లేక, మంత్రులను అడగాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. రైతుబంధు ఇవ్వకపోవడంతో ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై నమ్మకం తగ్గింది. ఎస్డిఎఫ్ నిధులు కేవలం కాంగ్రెస్ పార్టీ సర్పంచులకే ఇస్తున్నారన్నారు. ఈసమావేశంలో మాజీ కార్పొరేటర్ వీర భిక్షపతి, మూడవ డివిజన్ అధ్యక్షుడు నేరెళ్ల రాజు, సీనియర్ నాయకులు ముదుసు నర్సింహ, గంద్రాతి భాస్కర్, పత్తి సుభాష్, పస్తం యాదగిరి, ఎండి సలీం, రాపర్తి శ్రీనివాస్, న్యాతని గోపాల్, అశోక చారి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# నీరు జీవకోటికి ప్రాణాధారం




**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** 34వ ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లా యూత్ ఫర్ సొసైటీ ఆధ్వర్యంలో నీటి పొదుపుపై అవగాహన ర్యాలీ, కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి యూత్ ఫర్ సొసైటీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కోడి మాల శ్రీనివాసరావు, ప్రముఖ పర్యావరణ వేత్త ప్రొఫెసర్ రతన్ సింగ్ ఠాగూర్ ముఖ్య అతిథులుగా విచ్చేసి మంచినీటి ప్రాముఖ్యత పై ప్రజలకు వివరిస్తూ ఐక్యరాజ్య సమితి ఈ సంవత్సరమును నీరు, లింగ సమానత్వం, నీరు ప్రవహించే చోట సమానత్వము పెరుగుతుందని, నీరు అందరికీ సమానంగా అందితే సమాజంలో సమానత్వం, ఐక్యత పెరుగుతాయని అన్నారు. నీరు జీవకోటికి ప్రాణాధారం నీరు లేనిదే జీవం లేదు మనకు లభిస్తున్న నీటిలో మూడు శాతం మాత్రమే అందులో 0.3 నీరు మాత్రమే త్రాగుటకు అనుకూలమైనది మిగతా నీరు అంతా ధ్రువ ప్రాంతాల్లో ఘన రూపంలో ఉందని మిగతా 97 శాతం అంతా సాగుకు, త్రాగుటకు ఉపయోగకరము కానీ నీరని ఉన్న నీటిని పొదుపుగా వాడి భవిష్యత్ తరాల కోసం పొదుపు చేయాలని ప్రతి వర్ష బొట్టును సంరక్షించాలని, అలాగే వృధాను అరికట్ట అరికట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ ఫర్ సొసైటీ బాధ్యులు దేవి శ్రీ ప్రసాద్, నీరజ్,రుత్విక్, విష్ణు, రోహిత్ ,అర్జున్ కార్తికేయ, రాజు తదితరులు పాల్గొన్నారు.

# అధికారులను సన్మానించిన టిఎన్‌జిఓస్



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** హనుమకొండ జిల్లా టీఎన్జీవోస్ అధ్యక్షులు జే ఎ సి చైర్మన్ ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో టీ ఎన్ జి ఓస్ భవన్ లో ఉమ్మడి జిల్లా నుంచి పరిపాలన అధికారులుగా పదోన్నతులు పొందిన కూడికల వేణు గోపాల్,రమణ,రామాంజనేయులు,యుగంధర్, రవి కుమార్,గౌస్ పాష,అఫ్జల్ ఖాన్, రాజేంద్ర ప్రసాద్,శ్రీనివాస్, అలీం మొదలగు వారిని ఉద్యోగ సంఘాల నేతలు ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా ఆకుల రాజేందర్ మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి వైద్య శాఖలో సూపరింటెండెంట్ నుంచి అడ్మినిస్ట్రేటివ్ అధికారులుగా ఎక్కువ మందికి పదోన్నతులు రావడం సంతోషదాయకం అని పేర్కొన్నారు. పదోన్నతులతో వివిధ జిల్లాలకు వెడుతున్న అందరూ కూడా వెళ్ళిన చోట మంచి పేరు తెచ్చుకునేలా పనిచేయాలని,జిల్లా అధికారులకు, ఉద్యోగులకు, ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ సేవలు అందించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య, అసోసియేట్ అధ్యక్షులు పుల్లూరు వేణుగోపాల్, గౌరవ అధ్యక్షుడు శ్యామ్ సుందర్, కేంద్ర సంఘం నేతలు రాము నాయక్, లక్ష్మీ ప్రసాద్, హౌసింగ్ సొసైటీ డైరెక్టర్ కత్తి రమేష్, జిల్లా నేతలు నాగరాజు, సలీం, ఆకుల రాజమౌళి, బింగి సురేష్, రాజీవ్, అనిల్ రెడ్డి, శ్రీనివాస్, ప్రణయ్, తిరుపతి , సాంబయ్య, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాయపర్తి పిహెచ్‌సిలో ఉచిత వైద్య శిబిరం..



**ప్రజాపక్షం/నడికూడ :** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా హనుమకొండ జిల్లాలోని వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఉచిత మెగా వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నారు.ఈ నేపథ్యంలో నడికూడ మండలం రాయపర్తి గ్రామ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఈనెల 23న,సోమవారం నాడు ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించనున్నారని ఈ శిబిరాన్ని స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి,గ్రామ సర్పంచ్ రాజా జగత్ ప్రసాద్ ప్రారంభించనున్నారని రాయపర్తి పిహెచ్సి వైద్యాధికారిణి డా.పి.స్వాతి తెలియజేస్తూ,మాట్లాడుతూ ఈ శిబిరంలో ప్రజలకు స్పెషలిస్ట్ వైద్యుంచే ఉచిత వైద్య పరీక్షలు, రక్తపరీక్షలు,చికిత్స అందించబడుతాయని అవసరమైన వారికి ఉన్నత స్థాయి ఆసుపత్రులకు రిఫర్ చేసి తదుపరి చికిత్స అందించే ఏర్పాట్లు కూడా ఉన్నాయని ఈ శిబిరంలో స్త్రీరోగ నిపుణులు, ఆర్థోపెడిక్ (కీల్లుఎముకలు), చిన్నపిల్లల వైద్యులు, నేత్ర వైద్యులు,దంత,జనరల్ మెడిసిన్ నిపుణులు పాల్గొని సేవలు అందించనున్నారని గత వారం రోజులుగా ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తల ద్వారా గ్రామాలలో ఇంటింటికి ప్రచారం నిర్వహించబడింది.అలాగే శిబిరం విజయవంతం కోసం సిబ్బంది సమావేశం నిర్వహించి, అన్ని గ్రామాల సర్పంచ్‌లకు ఆహ్వానాలు అందజేశారు. ఈ శిబిరానికి హాజరయ్యే ప్రజల కోసం టెంట్, త్రాగు నీటి వంటి సౌకర్యాలు ఏర్పాటు చేశామని తెలిపారు.

## రైతులకు న్యాయం చేయని బడ్జెట్..

**ప్రజాపక్షం/నడికూడ:** తెలంగాణ రాష్ట్ర జనాభాలో దాదాపు 60 శాతం మంది ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా వ్యవసాయం మీద ఆధారపడి జీవిస్తున్నప్పటికీ,ఈ సంవత్సరం రాష్ట్ర బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి కనీసం 8 శాతం కూడా కేటాయించకపోవడం తీవ్రంగా ఆందోళన కలిగించే విషయమని తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు వరికెల కిషన్ రావ్ తెలిపారు.వారు మాట్లాడుతూ రైతుసంక్షేమం,వ్యవసాయ అభివృద్ధి ప్రభుత్వానికి ప్రాధాన్యం కాదా అనే సందేహం ఈ బడ్జెట్ ద్వారా స్పష్టమైందని దేశానికి అన్నదాతలైన రైతులను నిర్లక్ష్యం చేయడం ద్వారా ప్రభుత్వం వారి ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. జనాభాలో 60% రైతులు బడ్జెట్‌లో 8% కూడా లేదు ఇది న్యాయమా?అన్నదాతకు అన్యాయం ఇది ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం.రైతు సంక్షేమం మాటల్లో కాదు బడ్జెట్‌లో కనిపించాలని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి,వ్యవసాయ రంగానికి తగిన ప్రాధాన్యం ఇస్తూ అదనపు నిధులు కేటాయించాలని వరికెల కిషన్ రావ్ డిమాండ్ చేశారు.

## బాలగోని రమేష్ గౌడ్‌కు ఆత్మీయ పరామర్శ



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్, గౌడ సంఘం నాయకులు బాలగోని రమేష్ గౌడ్ తల్లి సరోజన ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆదివారం బీసీ సంక్షేమ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్, తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బోనగాని యాదగిరి గౌడ్, గోపా హన్మకొండ జిల్లా అధ్యక్షుడు చిర్ర రాజు గౌడ్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసగాని అశోక్ గౌడ్, బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్, బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకుడు చాగంటి రమేష్ లు ఆత్మీయంగా పరామర్శించి, ఓదార్చారు. మృతురాలు సరోజన పవిత్రమైన ఆత్మకు శాంతి చేకూరాలని, ఆమెకు స్వర్గలోక ప్రాప్తిరస్తు కలగాలని వారు ఆకాంక్షించారు. అనంతరం మృతురాలి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర, జిల్లా నాయకులు కంకటి రాజవీరు గౌడ్, పులి శ్రీనివాస్ గౌడ్, బీజేపీ రాష్ట్ర నాయకులు గణపతి తదితరులున్నారు.

## ప్రజల దాహార్తిని తీర్చడం అభినందనీయం




**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రజల సౌకర్యార్థం స్థానిక ఆటో యూనియన్ సభ్యులు తీసుకున్న నిర్ణయం ప్రశంసనీయమని కట్కూర్ గ్రామ సర్పంచ్ బల్ల రవి, వీఎస్ఆర్ నగర్ సర్పంచ్ గొడుగు రేణుక కమలాకర్ అన్నారు. ఆదివారం బచ్చన్నపేట మండల పరిధిలోని కట్కూరు వీఎస్ఆర్ నగర్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో సోలామైల్ బస్టాప్ ఎదురుగా ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని వారు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ అధ్యక్షుడు రాజు, శ్రీనివాస్, నర్సింహులు, కనకయ్య, గోపాల్, మల్లేశం, శ్రీనివాస్, గణేష్, మహేష్, భాను, రమేష్, ప్రశాంత్, ధనుంజయ్, రాములు, ఆటో యూనియన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ పామ్ ప్రారంభోత్సవానికి నాయకులు

**ప్రజాపక్షం/జఫర్‌గఢ్:** మండలంలోని షాపల్లి గ్రామం నుండి సిద్దిపేట జిల్లా నంగునూరు మండలంలోని నర్మెట గ్రామంలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభిస్తున్నటువంటి ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవానికి సర్పంచ్ సుభాష్ చంద్రబోస్, నాయకులు, రైతులు బయల్దేరి వెళ్లడం జరిగింది.

# పురగిరి క్షత్రియ పెరిక సంఘం అధ్యక్షుడిగా భారత శ్రీనివాస్ ఎన్నిక

**ప్రజాపక్షం/భూపాలపల్లి:** భూపాలపల్లి పట్టణంలో టౌన్ పురగిరి క్షత్రియ పెరిక సంఘం కమిటీ ఎన్నికలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు సూరం రవీందర్ ఆధ్వర్యంలో ఈ ఎన్నికలను నిర్వహించి, కొత్త కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అర్బన్ కమిటీ అధ్యక్షుడిగా భారత శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా బాదం శ్రీధర్, కోశాధికారిగా గడిగొప్పుల భాస్కర్, ఉపాధ్యక్షులుగా శ్రీనివాస్, ముద్దసాని కిరణ్ ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు సంఘ పెద్దలు, సభ్యులు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. నూతన అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన భారత శ్రీనివాస్ మాట్లాడుతూ, భూపాలపల్లి ప్రాంతంలోని పెరిక కులస్తుల సంక్షేమం కోసం కట్టుబడి పనిచేస్తానని తెలిపారు. సంఘ సభ్యులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి, వారి సమస్యలను పరిష్కరించేందుకు తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అల్లం చంద్రయ్య, గోవిందుల శ్యామ్, కారుకూరి గౌరయ్య, కానిగంటి, గొల్ల రాజు, కొమరయ్య, బరపటి రాలింగు శ్రీ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కొత్త కమిటీ ఆధ్వర్యంలో సంఘం మరింత అభివృద్ధి చెందాలని పలువురు ఆశాభావం వ్యక్తం చేశారు.

# గుండెపోటుతో ఫీల్డ్ అసిస్టెంట్ సాంబయ్య మృతి

**ప్రజాపక్షం/భూపాలపల్లి:** భూపాలపల్లి మండలం, దూదేకులపల్లి గ్రామపంచాయతీలో పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్ మాదాసు సాంబయ్య గుండెపోటుతో మృతి చెందిన సంఘటన ఆదివారం మండలంలో చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం ఫీల్డ్ అసిస్టెంట్ మాదాసు సాంబయ్య ఉద్యోగరీత్యా 100 రోజుల పనులను పర్యవేక్షించి ఇంటికి వస్తున్న ప్రయాణంలో అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో జిల్లాలోని ఆసుపత్రికి తీసుకువచ్చే మార్గంలో దుర్మరణం చెందారు. గతంలో సాంబయ్య కారోబారుగా గ్రామానికి సేవలు అందించారని తెలిపారు. ఆయన మరణంతో వారి కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# భక్తిని చాటుకున్న కొన్నె సర్పంచ్ కోడూరు స్వర్ణలత శివకుమార్‌గౌడ్

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** పదిహేనేళ్లుగా రంగులు వెలిసిపోయి కళావిహీనంగా మారిన ఆ దేవాలయంపై గ్రామ ప్రథమ పౌరురాలి దృష్టి పడింది. ఆధ్యాత్మికతపై తనకున్న మక్కువను చాటుకుంటూ, దాతల సహకారంతో ఆలయ పునర్నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. మండలంలోని కొన్నె గ్రామంలో శ్రీకోదండ రామస్వామి ఆలయ పునరుద్ధరణకు సర్పంచ్, పలువురు ప్రముఖులు ఆర్థిక సహాయం అందించి తమ ఉదారతను చాటుకున్నారు. సర్పంచ్ కోడూరు స్వర్ణలత శివకుమార్ గౌడ్ రూ.20వేలు, కమిటీ ద్వారా రూ.70వేలు, పురోహితులు మినలాపురం హనుమంతరావు రూ.50వేలు, ఉప సర్పంచ్ చల్ల కమలాకర్ రూ.10వేలు అందించడం జరిగింది. గత 15 ఏళ్లుగా ఆలయం రంగులు లేక వెలవెలబోతుండడం చూసి చలించిన సర్పంచ్ స్వర్ణలత తక్షణమే స్పందించి ఈ నిర్ణయం తీసుకోవడం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ తాటికొండ రామాంజనేయులు, సిద్ధి రాములు, లక్ష్మణ్‌గౌడ్, ప్రభాకర్ గౌడ్, స్వామి, సంపత్, సత్తయ్య, బాలకృష్ణ, ఆలయ పూజారి సిద్దార్థ శర్మ, తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ ఒగ్గు పూజరులపై కఠిన చర్యలు తీసుకోవాలి



**ప్రజాపక్షం/వేలేరు :** వేలేరు మండలంలోని మల్లికుదుర్ల గ్రామశివారులోని శ్రీగట్టుమల్లికార్జునస్వామి దేవాలయం కాకతీయుల కాలంలో మల్లికార్జునుడు,భ్రమరాంబ,కేతికలు కొండపై నెలకొని భక్తులు కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారమై విరాజిల్లుతూ దిన దినం అభివృద్ధి చెందుతున్న శ్రీగట్టుమల్లికార్జునస్వామి దేవాలయంలో 5 గ్రామలకు చెందిన ఒగ్గుపూజారులు నారాయణగిరి,మల్లికుదుర్ల,సాయిపేట,కేశవన గర్,చిన్నపెండ్యలకు చెందిన వారు శ్రీగట్టుమల్లికార్జున స్వామి దేవాలయం,దేవాదాయధర్మాశాఖలో విలీనమైనప్పటి నుండి దైవసేవ చేసుకుంటూ భక్తులకు పట్నాలు వేసుకుంటూ పూజాకార్యక్రమాలలో పాల్గొంటున్నామని నారాయణగిరి గ్రామానికి చెందిన కొలను కొమురయ్య తెలిపారు.ఆదివారం శ్రీగట్టుమల్లికార్జునస్వామి దేవాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కొలను కొమురయ్య కుమారుడు కొలను మల్లేష్ మాట్లాడుతూ ఒగ్గుపూజాకార్యక్రమాలలో బాగంగా ఆదివారం పట్నాలు,పూజాకార్యక్రమాలు నిర్వహించేక్రమంలో నారాయణగిరి గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు మేము కొలను వంశస్తులమే మాకు కూడా పూజాకార్యక్రమాలలో వాటా కల్పించాలి అంటూ గత 14 సంవత్సరాలుగా ఇబ్బందులకు గురిచేస్తున్నారు నేడు ఆదివారం శ్రీగట్టుమల్లికార్జునస్వామి దేవాలయంలో భక్తులు పట్నాలు వేసి పూజాకార్యక్రమాలు చేయుక్రమంలో పూజకు ఆటంకం కల్పించే ప్రయత్నం చేసినారు ఇట్టి నకిలీ ఒగ్గుపూజారులపై దేవాదాయధర్మాదాయశాఖ వారు దేవాదాయధర్మాయశాఖ నిబంధనల మేరకు ప్రత్యేక చొరవచూపి నకిలీ ఒగ్గు పూజరులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కొలను కొమురయ్య,అతని వారసులు మల్లేష్,రాజు కోరుతున్నారు.

# సోలార్ మాడ్యూల్ కేంద్రాన్ని ప్రారంభించిన సోలారియం




**ప్రజాపక్షం/హైదరాబాద్ :** భారతదేశంలోని ప్రముఖ రూఫ్‌టాప్ సోలార్ ఈపీసీ కంపెనీ అయిన సోలారియం గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ ("సోలారియం"), గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో సుమారు 1 గిగావాట్ (1000 మెగావాట్లు) స్థాపిత సామర్థ్యంతో తన సోలార్ మాడ్యూల్ తయారీ కేంద్రాన్ని ప్రారంభించినట్లు సంతోషంగా ప్రకటించింది.జూన్ 2025లో ప్రకటించిన కంపెనీ బ్యాక్‌వర్డ్ ఇంటిగ్రేషన్ వ్యూహం విజయవంతంగా అమలు కావడాన్ని ఈ మైలురాయి సూచిస్తుంది. ఈ కేంద్రాన్ని పూర్తిగా ఆటోమేటెడ్, అత్యాధునిక తయారీ యంత్రాలతో సుమారు రూ. 90 కోట్ల అంచనా మూలధన వ్యయంతో (వర్కింగ్ క్యాపిటల్ మినహా) ఏర్పాటు చేశారు.ఈ ప్లాంట్ సాంకేతికంగా అత్యంత ఆధునికమైనది, ఇది సుమారు 725 డబ్ల్యూపి వరకు సామర్థ్యం గల పెద్దఫార్మాట్ జి12 సోలార్ మాడ్యూళ్లను తయారు చేయగలదు. ఇది టాబర్‌స్ట్రింగర్లు, లామినేటర్లు, సన్ సిమ్యులేటర్లతో సహా అధికఖచ్చితత్వంతో దిగుమతి చేసుకున్న పరికరాల మద్దతుతో, టాప్‌కాన్ సెల్స్, హాఫ్‌కట్ సెల్స్, బైఫేషియల్ మాడ్యూల్స్ వంటి సాంకేతికతలను ఉపయోగించి అధికసామర్థ్యం గల క్రిస్టలైన్ సిలికాన్ సోలార్ పీవీ మాడ్యూళ్లను ఉత్పత్తి చేస్తుంది. మొత్తం ఈపీసీ ప్రాజెక్ట్ ఖర్చులలో 50–60 శాతం సౌర మాడ్యూళ్లదే అవుతుంది. ఈ ప్లాంట్‌ను ప్రారంభించడం వల్ల సోలారియం సరఫరా గొలుసు బలోపేతం అవుతుందని, థర్డ్ పార్టీ సరఫరాదారులపై ఆధారపడటం తగ్గుతుందని, పనుల అమలు వేగవంతం అవుతుందని, సొంత వినియోగం ద్వారా లాభాలు పెరుగుతాయని అంచనా. ఈ చర్య సోలారియంను ఒక సమీకృత సౌర పరిష్కారాల ప్రదాతగా కూడా నిలబెడుతుంది.

# సీతారామచంద్ర స్వామి బ్రహ్మోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ



**ప్రజాపక్షం/పాలకుర్తి:** మండలంలోని వల్మిడి గ్రామంలో జరిగే శ్రీ సీతారామ చంద్ర స్వామి కళ్యాణ మహోత్సవం బ్రహ్మోత్సవాల వాల్ పోస్టర్‌ను ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి ఆవిష్కరించారు. ఆదివారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేవస్థానంలో జరిగే వార్షిక ఉత్సవాల ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆమె అన్నారు. ఈ నెల 27వ తేదీన జరుగనున్న శ్రీసీతారామ చంద్రస్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని అత్యంత వైభవంగా, భక్తి శ్రద్ధలతో నిర్వమించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను పక్కాగా చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు, పాలకుర్తి ఏఎంసీ చైర్మన్‌లు తిరుపతి రెడ్డి, మంజుల భాస్కర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కుమారస్వామి, సర్పంచ్ లక్ష్మి చంద్రయ్య, రమ్య, ప్రశాంత్, శ్రీనివాస్, కుమారస్వామి, శ్రీనివాస్, స్వరూప, తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు అందని మిషన్ భగీరథనీళ్లు

**ప్రజాపక్షం/భూపాలపల్లి :** భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డు వేషాలపల్లి లో గల డబుల్ బెడ్ రూం ఇళ్ళల్లో నెలకొన్న మంచినీటి సమస్యను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణ రెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం వేషాలపల్లి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో మంచి నీటి సమస్య తో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే గండ్ర డబుల్ బెడ్ రూం ఇళ్లను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజలు ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో గత ప్రభుత్వ హయాంలోనే మంచి నీటి కోసం తగు చర్యలు చేపట్టడం జరిగిందని, అయితే కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పనులు సకాలంలో జరుగకపోవడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. మంచి నీటి సమస్యను తీర్చడానికి తగు సదుపాయాలు ఉన్నప్పటికీ ఎందుకు సమస్యను పరిష్కరించడం లేదంటూ ప్రశ్నించారు. మిషన్ భగీరథ ద్వారా మంచినీళ్లు ఇవ్వాలని ఉద్దేశంతో గతంలోనే మిషన్ భగీరథ సంపు, పైపులైను మోటారు. ట్రాన్స్ఫార్మర్ అన్ని వసతులు ఏర్పాటు చేయడం జరిగిందని, అన్ని సౌకర్యాలు ఉన్న నీరు ఇవ్వకపోవడంపై ఆంతర్యం ఏంటని, పేదలంటే అంత అలుసా అని ఆయన నిలదీశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి, 11వ వార్డు కౌన్సిలర్ రాజు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# లక్ష్మీ నృసింహ స్వామిని దర్శించుకున్న టిపిసిసి అబ్జార్వ్‌లు



**ప్రజాపక్షం/మంగపేట:** మంగపేట మండలం మల్లూరు గ్రామం హేమచల కొండల్లో స్వయంభూగా వెలిసిన శ్రీ హేమచల శ్రీ లక్ష్మి నృసింహ స్వామి వారి దర్శనంకు తెలంగాణ రాష్ట్ర టీపీసీసీ జనరల్ సెక్రటరీ కొప్పుల ప్రవీణ్ కుమార్, ప్రసన్న కుమార్ శర్మ, రాష్ట్ర అబ్జార్వ్ గంపా వేణుగోపాల్ స్వామి విచ్చేయగా ఆలయ అర్చక బృందం శ్రీ లక్ష్మి నృసింహ స్వామివారి దర్శనం కల్పించి వారికీ స్వామివారి చరిత్ర తో పాటుగా ఆలయ విశిష్టత చింతామణి మహిమలు తెలిపి ఆశీర్వచనం చేసి తీర్ధ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ డైరెక్టర్ గుమ్మడి సోమయ్య, మండల అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యాణయ్య, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టుపెల్లి వెంకటేశ్వర్లు, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ కర్రీ నాగేంద్ర బాబు, జిల్లా ప్రచార కార్యదర్శి కోడం బాలకృష్ణ, సొసైటీ మాజీ చైర్మన్ తోట రమేష్, బీసీ సెల్ మండల అధ్యక్షులు ముత్తినేని ఆదినారాయణ, ఉత్సవ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రంగారి సురేష్, పూజారి సమ్మయ్య, మాజీ సర్పంచ్ పగిడిపల్లి, వెంకటేశ్వర్లు, బసరికాని హరికృష్ణ, గడ్డం చిరంజీవి పాల్గొన్నారు.

# సీసీ రోడ్లకు శంకుస్థాపన



**ప్రజాపక్షం/వాజేడు:** ములుగు జిల్లా వాజేడు మండల పరిధిలోని గుమ్మడిదొడ్డి, పూసూరు, ఎడ్జెర్లపల్లి గ్రామపంచాయతీలో సీసీ రోడ్లు ఉపాధి పథకం కింద మంజూరు కావడం జరిగింది. గుమ్మడిదొడ్డిలో 25 లక్షల, పూసూరులో 20 లక్షలు, ఎడ్జెర్లపల్లిలో మూడు కోట్ల 55 లక్షలు రూపాయలతో నిర్మాణం చేపడుతున్నారు. ఈ రోడ్లకు గుమ్మడిదొడ్డి, పూసూరు, ఎడ్జెర్లపల్లి సర్పంచ్లు బోధ బోయిన భరత్, దబ్బకట్ల సుమన్, అట్టం మమత శంకుస్థాపన చేసి ఆదివారం పనులు ప్రారంభించారు.మరిన్ని నిధులు తీసుకువచ్చి పంచాయతీలను అభివృద్ధి చేయడంలో తామంతా కృషి చేస్తానని అన్నారు.ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి విక్రాంత్, బిజెపి సీనియర్ నాయకులు కందుల రామ్ కిషోర్, బిజెపి మండల అధ్యక్షుడు పెద్ది జగపతిబాబు, జిల్లా కౌన్సిల్ మెంబర్ సాగి సీతారామ రాజు, ఉప సర్పంచ్ బండారి రాజశ్రీ, వార్డ్ మెంబర్ సత్యవతి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అంజయ్య, ఎట్టి లక్ష్మయ్య, కారం నాగేశ్వరరావు, అనిల్, మొడెం బాబురావు, ఖాళీ కృష్ణ, ఫీల్డ్ అసిస్టెంట్ కారం జ్యోతి, మొడెం సాయన్న, నానాజీ, తోలెం రవీందర్, జాడి ఎల్లయ్య, వాసం హరికృష్ణ, జనగం కేశవరావు పాల్గొనడం జరిగింది.

# జలజీవన్ అభియాన్‌పై అవగాహన

**ప్రజాపక్షం/వాజేడు:** ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా జలజీవన్ అభియాన్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ములుగు జిల్లా మండల కేంద్రంలోని నాగారం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో విస్తృత కార్యక్రమాలు చేపట్టారు. జలజీవన్ అవగాహనపై నాగారం గ్రామంలో ర్యాలీ చేసి, వాటర్ ట్యాంక్ దగ్గర నీటి సంరక్షణ పట్ల ప్రతిజ్ఞ చేశారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మిషన్ భగీరథ నీటి నమూనాలు అధికారులు టెస్టింగ్ చేసి నాణ్యతను ప్రదర్శించారు. అధికారులతో జల జీవన్ అభియాన్ పై నీటి ఆదా పట్ల మంచినీటి సరఫరా విధానాలు పై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాగారం సర్పంచ్ బోదెబోయిన స్వరూప, చర్ల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పూనేం రాంబాబు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి విక్రాంత్, ఎంపీడీవో శ్రీకాంత్ నాయుడు, మిషన్ భగీరథ డీఈలు, అసిస్టెంట్ ఇంజనీర్లు , ఏటీఎం, ఐకెపి, డ్వాక్రా మహిళలు, ప్రజాప్రతినిధులు హాజరయ్యారు.

## మహిళా సమాఖ్య భవన పనులు వేగవంతం



ప్రజాపక్షం/నిజాంపేట్ : నిజాంపేట మండలం నంద గోకుల్ గ్రామంలో మహిళా సమైక్య భవన పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయి. ఆదివారం భవనానికి స్లాబ్ పోశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ భాను ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ, మహిళ సమాఖ్య భవనాన్నీ మంజూరు చేసిన మెదక్ ఎమ్మెల్యే మైనాంపల్లి రోహిత్ రావుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాతూరి బాల్రెడ్డి, పాలకవర్గం సభ్యులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరానికి స్పందన



ప్రజాపక్షం/బెజ్జంకి : మండల పరిధిలోని వడ్లూర్ గ్రామంలో సిద్ది ఐ కేర్ కరీంనగర్ వారి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిభిరానికి విశేష స్పందన లభించింది.గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బాణాల నర్సింహరెడ్డి కుమార్తె డాక్టర్ బాణాల జ్యోతి గ్రామంలోని గ్రామస్తులతో పాటు చుట్టు పక్కల గ్రామాల ప్రజలకు ఉచితంగా కంటి వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ పులి రమేష్ గౌడ్ హజరై పాల్గొని మాట్లాడుతూ గ్రామంలో ఉచిత వైద్య శిభిరాన్ని నిర్వహించడం అభినందనీయమని హర్షం వ్యక్తం చేశారు.అనంతరం వైద్యాధికారినిని సర్పంచ్ అభినందించి శాలువాతో సన్మానించారు.కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ తన్నీరు శరత్ రావు,చేన్నాడి సుధాకర్ రెడ్డి,అన్నాడి అనంతరెడ్డి,కాసాని నర్సయ్య,రాసూరి మల్లికార్జున్,కట్ట కొమురయ్య,కుక్కల రాములు,కాసాని శ్రీనివాస్,బోనాల శేఖర్ రెడ్డి,పులి శ్రీకాంత్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్సిని ప్రకటించాలి



ప్రజాపక్షం/-పాపన్నపేట : ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీల మేరకు ప్రభుత్వ ఉద్యోగులకు పీఆర్సీ తో పాటు డీఏ లను వెంటనే ప్రకటించాలని తపస్ మెదక్ జిల్లా కోశాధికారి మంగ నర్సింలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ మేనిఫోస్టోలో ప్రకటించిన విధంగా పీఆర్సీ తో పాటు అయిదు డీఏ లను ప్రకటించాలని, పాత పెన్షన్ విధానాన్ని ప్రవేశ పెట్టాలని డిమాండ్ చేశారు. లేకుంటే తపస్ ఆద్వర్యం లో పెద్ద ఎత్తున ఉద్యమం చేపట్టాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు.

## ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ తెచ్చిన ఘనత బిఆర్ఎస్ దే



ప్రజాపక్షం / హుస్నాబాద్ : సిద్దిపేట జిల్లా నంగునూర్ మండలం నర్మెట్ట గ్రామంలో ఆదివారం ప్రారంభోత్సవం చేసిన ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని తీసుకువచ్చిన ఘనత మాజీ ముఖ్య మంత్రి కెసిఆర్ దేనని, ఈ సందర్భంగా వారికి ఆదివారం హుస్నాబాద్ పట్టణంలో పాలభిషేకం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ ప్రజలను ఆర్థికంగా అభివృద్ధిపథంలోకి తీసుకువచ్చే క్రమంలో దేశంలో ఎక్కడా లేని విధంగా రూ.300కోట్లతో నిర్మించే ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని సిద్దిపేటకు తీసుకువచ్చిన ఘనత మాజీ ముఖ్య మంత్రి, బిఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు,హరీష్‌రావుల దేనని బిఆర్ఎస్ నేతలు అన్నారు. జిల్లాలో దాదాపు 12వేల ఎకరాల సాగు ఆయిల్ పామ్ పంట వేసేందుకు రైతులను ఐఖ్యత చేసిన నాయకులు బిఆర్ ఎస్ నాయకులదే అన్నారు. కనీసం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 30నెలలు కావస్తున్నా ఇంత వరకు ఒక్క కొత్త అభివృద్ధి పని కూడ చేయలేదని అన్నారు. కేవలం గత ప్రభుత్వం నిర్మించిన అనేక ప్రభుత్వ భవనాలు నేడు వాటికి శిలఫలకాలు పెట్టుకుని ప్రారంభోత్సవం చేసుకుంటున్నారే తప్ప వారు చేసింది ఏమిలేదని అన్నారు. నేడు రాష్ట్రంలో రైతులు కాంగ్రెస్ ప్రభుత్వం అంటే భయపడే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడ చూసినా గత ప్రభుత్వంలో కెసిఆర్ నాయకత్వంలో చేసిన అభివృద్ధి పనులే కనిపిస్తున్నాయని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అధికార ప్రతినిధి ఐలేని మల్లికార్జున్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు అన్వర్‌పాషా. కౌన్సిలర్లు గాదెపాక రవిందర్, గడిపె సతీష్, నాయకులు బీలునాయక్, పర్శరాములు, రామకృష్ణ, ఇంద్రాల సారయ్య, శ్రీనివాస్, జీవన్, నర్సింహరెడ్డి, మ్యాకల వికాస్‌యాదశ్, కొంకట రవిందర్, గోపగాని ఆరవింద్, తిరుపతి నాయక్, రవిందర్‌గౌడు, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీకి అమరుల కుటుంబాల ఉసురు తగిలింది

### అమరవీరుల త్యాగాలు జాగృతి వృథా కానివ్వదు

### జాగృతి రాష్ట్ర నేత కొట్టాల యాదగిరి ముదిరాజ్



ప్రజాపక్షం / గజ్వేల్ : తెలంగాణ ఉద్యమానికి ప్రాణం పోసిన ఉద్యమకారుల కుటుంబాలను గత బిఆర్ఎస్ ప్రభుత్వం విస్మరించిందని జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, హైకోర్టు న్యాయవాది కొట్టాల యాదగిరి ముదిరాజ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం గిరిపల్లిలో ఆత్మహత్య చేసుకున్న ఉద్యమకారుడు మల్లేశం సంస్కరణ సభకు ముఖ్య అతిథిగా హాజరై ఆయన ప్రసంగించారు. పిడికెడు మందితో ప్రారంభమైన తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున లేచి రాష్ట్ర సాధన వైపు మలుపు తిప్పగా, పదేళ్లపాటు అధికారం అనుభవించిన పెద్ద మనుషులు ఉద్యమానికి ఊపిరి పోసిన వారిని మర్చినట్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్యమంలో సర్వం కోల్పోయిన వేలాది కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులతో ఉండగా, వారి గురించి ఆలోచించిన పాపాన పోలేదని విమర్శించారు. ఫలితంగా వారు అధికారానికి దూరం కాగా, ఉద్యమాన్ని అణచిన తెలంగాణ వ్యతిరేకులకు పెద్దపీట వేసినట్లు ఆరోపించారు. అధికారంలో ఉన్నప్పుడు ఉద్యమకారుల గురించి ఆలోచిస్తే సమస్యలు వచ్చేవి కాదని, దోచుకోవడం, దాచుకోవడానికి మాత్రమే పరిమితమైన నేతల దృష్టికి తాను గజ్వేల్ ప్రాంత ఉద్యమకారుల అంశాన్ని తీసుకెళ్లినప్పటికీ పట్టించు కోలేదని తెలిపారు. సర్వం ధార పోసిన ఉద్యమకారుల ఉసురు ఊరకే పోదని, ఆ కుటుంబాల ఆహాకారాలు, ఆవేదనతో వారు మంట గలవడం ఖాయమని చెప్పారు. తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ఉద్యమకారులు, అమరుల కుటుంబాలను ఆదుకుంటామని స్పష్టం చేశారు. ఇప్పటికైనా ఆర్థికంగా లబ్ధి పొంది పదవులు అనుభవిస్తున్న నేతలు ఉద్యమకారులు, అమరుల కుటుంబాలను పట్టించుకోవాలని డిమాండ్ చేశారు. సిఎం రేవంత్ రెడ్డి ఉద్యమకారులు, అమరుల కుటుంబాలను ఆదుకుంటామని ప్రకటించగా, నేటికీ కార్యరూపం దాల్చలేదని వివరించారు.

## వనదుర్గమ్మ నామస్మరణతో మార్మోగిన ఏడుపాయల క్షేత్రం

### తీరొక్క మొక్కులు చెల్లించుకున్న భక్తులు



ప్రజాపక్షం/పాపన్నపేట : ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వనదుర్గామాత క్షేత్రం ఆదివారం భక్తులతో జనసంద్రమైంది. వారాంతపు సెలవు రోజు కావడంతో ఏడుపాయలకు భక్తులు పోటెత్తారు. ఆలయ పరిసరాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. ఆలయ అర్చకులు వేకువజామునే అమ్మవారికి అభిషేకం, అర్చనలు నిర్వహించి వివిధ రకాల పుష్పాలతో అందంగా అలంకరించి భక్తులకు వనదుర్గమ్మ దర్శనం కల్పించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాలతో పాటు పొరుగు జిల్లాలు, జంట నగరాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో అమ్మ దర్శనానికి తరలివచ్చారు. చెక్ డ్యామ్, అమ్మవారి ప్రధాన ఆలయం ముందున్న మంజీరా నదీ పాయలో పుణ్యస్నానాలు ఆచరించి వనదుర్గాదేవి దర్శనానికి బారులు తీరారు. అమ్మ దర్శనంతో భక్తులు తన్మయత్వం చెందారు. పలువురు భక్తులు అమ్మవారికి డప్పు చప్పుల్ల మధ్య బోనాలు, ఓడి బియ్యం సమర్పించారు. మరి కొందరు భక్తులు తలనీలాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తుల జయ జయ ధ్వానాల మధ్య ఏడుపాయల వనదుర్గాదేవి క్షేత్రం హోరెత్తింది. వనదుర్గమ్మా, దీవించమ్మా అంటూ భక్తులు అమ్మవారిని వేడుకున్నారు. ఆలయ అర్చకులు పూజలు చేపట్టి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ సిబ్బంది భక్తులకు తగు ఏర్పాట్లు చేయగా స్థానిక ఎస్సై సార శ్రీనివాస్ గౌడ్ పర్యవేక్షణలోఎలాంటి అవాంఛనీయ సంఘటనలు పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ఎస్ఎఫ్ఐ నాయకుల ముందస్తు అరెస్ట్

ప్రజాపక్షం/బెజ్జంకి: అక్రమ అరెస్టులతో విద్యార్థుల కోసం చేస్తున్న ఉద్యమాలను ఆపలేరని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి బొమ్మిడి సాయికృష్ణ అన్నారు.జిల్లాలో రాష్ట్ర ముఖ్య మంత్రి పర్యటన నేపథ్యంలో ఆదివారం మండలంలోని విద్యార్థి సంఘ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేసి స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలించారు.ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ బడ్జెట్‌లో విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయించాల్సింది ఉంగా కనీసం 10 శాతం కూడా కేటాయించలేదని అన్నారు.రాష్ట్రంలో విద్యా వ్యవస్థను నాశనం చేస్తున్నారని కార్పొరేట్ శక్తులకు కొమ్ము కాస్తు మధ్య తరగతి కుటుంబాలకు విద్యను దూరం చేస్తున్నారని మండిపడ్డారు.అక్రమ అరెస్టులు కొత్తేమి కాదని ఎన్ని అరెస్టులు చేస్తే ఇంకా రెట్టింపు ఉత్సహంతో విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు మహేష్,ప్రదీప్,ప్రశాంత్ పాల్గొన్నారు.

## శ్రీభర్మస్వామి ఆలయ హుండీ లెక్కింపు



ప్రజాపక్షం/శివ్వంపేట : మండల పరిధిలోని పిల్లుట్ల గ్రామ శివారులో వెలసిన భర్మస్వామి జాతర ఉత్సవాలను మూడు రోజుల పాటు ఘనంగా నిర్వహించారు. ఈ జాతర ఉత్సవాలలో భక్తులు సమర్పించిన హుండి ఆదాయాన్ని ఆదివారం ఆలయ నిర్వహకులు గ్రామస్థుల ఆధ్వర్యంలో హుండి లెక్కింపు నిర్వహించగా లక్షా 11,969 వేల రూపాయల ఆదాయం వచ్చిందని భర్మస్వామి ఆలయ కమిటీ ఛైర్మన్ పిల్లి శివకుమార్ తెలిపారు. వచ్చిన ఆదాయాన్ని భర్మస్వామి ఆలయ అభివృద్ధికి ఖర్చు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బుర్ర మురళీగౌడ్, ఉప సర్పంచ్ స్వామి, జిల్లా అధికార ప్రతినిధి బండారి గంగాధర్, మాజీ సర్పంచ్ పెద్దపులి రవి, లింగోజిగూడ మాజీ సర్పంచ్ రవినాయక్, గుల్లయ్యగారి సుదర్శన్, వార్డు సభ్యులు గుర్రాల కుమార్, గొల్ల భిక్షపతి, పిల్లి మధు, సంద్ర సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధే లక్ష్యంగా పని చేస్తాం

### సర్పంచ్ బైర మానస రాజేందర్



ప్రజాపక్షం/బెజ్జంకి : గ్రామాభివృద్ధే లక్ష్యంగా పని చేస్తామని సర్పంచ్ బైర మానస రాజేందర్ అన్నారు.ఆదివారం మండల పరిధిలోని దాచారం గ్రామంలో రాష్ట ఎస్సీ సెల్ చైర్మెన్ మానకొండూర్ ఎంఎల్ఏ డా.కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశానుసారం గ్రామంలో రూ.10 లక్షల నిధులతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు.ఈ సంధర్భగా వారు మాట్లాడుతూ గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుంచి ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దడమే తమ లక్ష్యమని అన్నారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్,పార్టీ మండలాధ్యక్షులు ముక్కీస రత్నాకర్ రెడ్డి,ఉప సర్పంచ్ దీటి బాల్ నర్సు,వార్డు సభ్యులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



ప్రజాపక్షం/మనోహరాబాద్ : మనోహరాబాద్ మండలంలోని ముప్పిరెడ్డిపల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ కార్యకర్త బాలా గౌడ్ కుటుంబాన్ని ఆదివారం వార్డు సభ్యులు సాధు సత్యనారాయణ ముదిరాజ్, బిఆర్ఎస్ నాయకులతో కలిసి ప్రమర్శించారు. బాలగౌడ్ కుటుంబ సభ్యులను ఓదార్చి, మనోధైర్యాన్ని కల్పించారు.వారి ఆర్థిక పరిస్థితిని తెలుసుకొని తమ వంతు సహాయంగా 18 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు సాదు సత్యనారాయణ తో పాటు నాయకులు లక్ష్మణ్ యాదవ్, అరుణ్, రమేష్, శ్రీకాంత్, శివ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రజక సంఘం నూతన కార్యవర్గం ఏర్పాటు

ప్రజాపక్షం/మనోహరాబాద్ : మనోహరాబాద్ మండలంలోని మేజర్ గ్రామపంచాయతీ కళ్ళకల్ గ్రామంలో ఆదివారం నూతనంగా రజక సంఘం కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. రజక సంఘం సభ్యులంతా కలిసి అధ్యక్షుడుగా నేతికుంట బాలేష్ ని ఏకగ్రీవంగా నియమించారు. గౌరవ అధ్యక్షుడిగా నేతికుంట వెంకటేష్, ప్రధాన కార్యదర్శిగా నేతికుంట కిరణ్, ఉపాధ్యక్షులుగా రమేష్, శ్రీనివాస్, కార్యదర్శి నేతికుంట గణేష్, డైరెక్టర్లుగా నరసింహ, నర్సింగరావు, ఆర్గనైజర్ శివరాం, అనాధికారి దేవేందర్, కార్యవర్గ సభ్యులుగా కృష్ణ, వెంకటేష్, చిన్న బాబు, సురేష్, లక్ష్మణ్ లను అనుకున్నారు. ఈ సందర్భంగా రజక సంఘం అధ్యక్షులు నేతికుంట బాలేష్ మాట్లాడుతూ, సంఘం అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తూ ముందుకు సాగుతానని అన్నారు. ప్రభుత్వం నుండి వచ్చే పథకాలను ప్రతి ఒక్కరికి అదే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కళ్లకల్ గ్రామ రజకులు పాల్గొన్నారు.

